# నా
# కవితాలోచనలు

## కవితా సంపుటి



పోడిశెట్టి సందీప్ కుమార్

Copyright © 2021, Sandeep Kumar
All rights reserved.

No part of this publication may be reproduced or transmitted in any form or by any means, electronic or mechanical, including photocopy, recording or any information storage and retrieval system now known or to be invented, without permission in writing from the publisher, except by a reviewer who wishes to quote brief passages in connection with a review written for inclusion in a magazine, newspaper or broadcast.

Published in India by Prowess Publishing,
YRK Towers, Thadikara Swamy Koil St, Alandur,
Chennai, Tamil Nadu 600016

ISBN: 978-1-5457-5406-1

Library of Congress Cataloging in Publication

# ఇదీ వరస....


| | | |
|---|---|---|
| 1. | ఉదయించాలి సూర్యుడిలాగా | 1 |
| 2. | వ్యభిచారమా | 2-3 |
| 3. | ఆకలి | 4 |
| 4. | విరహం | 5 |
| 5. | ఉత్తమ పురుషుడు | 6-8 |
| 6. | ప్రేమ మాధుర్యం | 9-10 |
| 7. | అధికారపు అంధకారం | 11-13 |
| 8. | పదవ్యాస్టార్ట్ చెయ్ | 14-15 |
| 9. | కవిత్వఘోష | 16 |
| 10. | దేవుడు వట్టి స్వార్థపరుడు | 17 |
| 11. | నా ప్రేయసి శిల్ప | 18 |
| 12. | మనిషి | 19 |
| 13. | పయణం | 20 |
| 14. | శ్రీశ్రీ ని ప్రశ్నించాను | 21-22 |
| 15. | అంధ ప్రేమ | 23 |
| 16. | స్వేచ్ఛ స్వతంత్రుడు | 24 |
| 17. | కుక్కలు, కోతులు | 25 |
| 18. | బాహుదూరపు బాటసారి | 26 |
| 19. | ప్రేమకవి | 27 |
| 20. | నినొకవిత్వం | 28 |

| | | |
|---|---|---|
| 21. | ఆమె ఆమె | 29-30 |
| 22. | ఓ రైతన్న | 31-32 |
| 23. | ఇగో | 33-34 |
| 24. | ఎంత అందం | 35 |
| 25. | కుక్కలు, కోతులు | 36 |
| 26. | డబ్బేస్నేహం | 37 |
| 27. | భగ్న ప్రేమికుడు | 38 |
| 28. | కిటికీ | 39 |
| 29. | సోదర | 40 |
| 30. | పనికోసంపట్నమచ్చినం | 41 |
| 31. | నాస్తికుడంటారు | 42 |
| 32. | విలువైన సమయం | 43 |
| 33. | ప్రేమ ప్రేమ | 44 |
| 34. | బతుకు రాత | 45-46 |
| 35. | చిల్లరగాళ్ళు | 47-48 |
| 36. | నా రక్తం | 49-50 |
| 37. | ప్రేమర్హత | 51-52 |
| 38. | పిచ్చి తాత్వికుడు | 53 |
| 39. | లేత బుగ్గలు | 54 |
| 40. | ఊహాతీతం | 55-56 |

# ఉదయించాలి సూర్యుడిలాగా

ఉదయించాలి ఉదయించాలి సూర్యుడిలాగా,
పని కావాలి, పాట కావాలి,
కాయ కష్టం చేసే తత్వం నీలో ఉండాలి,
కనిపించేదే కనబడుతుంది కళ్ళు తెరవరా,
వినిపించేదే వినబడుతుంది వినిచూడరా,
ఆలోచనల పరంపరమే నీకు దారి రా,
వెతుకులాడరా వేచి చూడకు రా,
దొరికే వరకు వెంబడించరా,
ఉదయించాలి ఉదయించాలి సూర్యుడిలాగా,
లోకం మొత్తం తిరిగి తిరిగి లెక్కకట్టరా,
జాతి నీతి లేని వాన్ని లాగి కొట్టరా,
నిజం చెప్పరా బెరుకు భయము ఎందుకు రా !
ఉదయించాలి ఉదయించాలి సూర్యుడిలాగా !

♦♦♦♦♦

# వ్యభిచారమా

వ్యభిచారమా
అపచారమా
ఆచారమా
అనాచారమా
కుల వైపరిత్యమ
కలియుగ పాపమా
గత జన్మ శాపమా
దుర్భర దారిద్ర్యయ
ఓ వ్యభిచారమా !
జుగుప్సాకరమైన దురంతమా
బతుకు భారమా
కూటి కోసమా
గూడు కోసమా
నేటి దారుణమా
దుష్కృత్యమా
పురుషాధిక్యతమా
నిరుపేద తనమా
ఓ వ్యభిచారమా
ఇంట్లో

ఆటలాడుతూ,
పాటలాడుతూ,
ఉరకలు వేస్తూ,
ఉల్లాసంగా, ఉత్సాహంగా,
పుస్తకాలు చదువుకుంటూ,
కబుర్లు చెప్పుకుంటూ,
సుఖంగా, హాయిగా,
నిద్రపోవలసిన బాలికలు.
ఎందుకని, సందుల వెంట,
గొందుల వెంట,
సినిమా థియేటర్ల ముందు,
పబ్లిక్ గార్డెన్‌లో,
చలిలో, వానలో,
వణుకుతూ, తడుస్తూ
వెకిలి చేష్టలు చేస్తూ,
విటుల కోసం ఆరాటపడతారు.
బతకడం కోసమా,
బతికించడం కోసమా !
ఓ ప్రభుత్వ నిర్లక్ష్యమా,
ఓ వ్యభిచారమా !

♦ ♦ ♦ ♦ ♦

# ఆకలి

ఆకలి కేకల అభాగ్యలోకం
భయపడుతూ బతుకుతుంది.
నిరుత్సాహం, నిరుద్యోగం
పస్తులమయం, పరమలోకం
ఉరకలెత్తిన ఉడుకు రక్తం
చల్లార్చిన బానిసత్వం
పని, పాట లేదు
ఆట, బాట లేదు
ఆకలి, ఆవేశం, ఆక్రోశం తప్ప
కళ్లు మూస్తే కటిక చీకటి
వెలుగు పంచని వేగు చుక్కలు
కడుపు నిండిన హాయి గల నిద్ర
కడుపు మండిన సోయి లేని నిద్ర !

♦♦♦♦♦

# విరహం

ప్రతిక్షణం తనువు విరహం కోసమై ఆశగా
ఆరాటపడుతూ ఉంటుంది.
పూల పాన్పు శయ్యపై సుగంధ మల్లెలు కుదించి
వేచి చూస్తున్న నీకోసం
ఆలస్యం చేయకు ఆవేశపడుతూ విన్యాసం ప్రదర్శించి కలుపు
మంత్రమే వేస్తూ మర్మాలను తాకుతూ
తంత్రమే చేస్తూ కోరికలు తీరెట్టు ప్రయత్నించు
నా శరీరం మనస్సు సుఖాన్ని కోరుకుంటుంది.
గానమే పాడుతూ ఉంటాను నాతో శృతి  కలుపు జతగా
వీణనై నేను ఉన్నాను నీ చేతి వ్రేళ్లతో మ్రోగించు.

♦♦♦♦♦

**You’ve Just Finished your Free Sample**

**Enjoyed the preview?**

**Buy: https://store.prowesspub.com**